# ప్రార్థన

**నేను ఎలా పాల్గొనగలను? నేను ఎక్కడ ప్రారంభించాలి ?**
సామాజిక న్యాయ చర్యలలో నిమగ్నమయ్యే అవకాశం భయంకరంగా అనిపించవచ్చు మరియు అన్యాయము యొక్క తీరు కొన్ని సార్లు అధికముగా ఉండును. కానీ మనలో ప్రతి ఒక్కరు ఒక అవసరాన్ని గుర్తించుటకు మరియు ప్రతిస్పందనను ధ్రువీకరించుటకు ప్రార్ధించవలెను. నిశ్శబ్ద మరియు ఏకాంత ప్రదేశములో లేదా స్నేహితులతో సమావేశమై ప్రార్థన చేయుము.

## న్యాయమైన పరిశుద్ధ దేవుడు,

ఇతరుల బాధలలో ప్రతిస్పందించుట కొరకు, కరుణను చూపుటకు, నీ మంచితనమును ప్రతిబింబించుటకు, నిరీక్షణను మరియు స్వస్థతను ఇచ్చుటకు, బాగా ప్రేమించుటకు నన్ను నడిపించుము.
ప్రపంచ వ్యాప్తముగా ఉన్న స్త్రీలు మరియు బాలికల న్యాయ పోరాటములో నా స్థానమును మరియు నా ఉద్దేశమును నాకు చూపించుము, దీనిని నమ్మకముగా నెరవేర్చుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్

**వ్రాసిన వారు మేజరు సాండ్రా పావర్, యు ఎస్ ఏ దక్షిణ రాష్ట్రము.**

ఉచిత వనరులు మరియు మార్గదర్శ ప్రార్థనల కొరకైన స్కాన్



**అంతర్జాతీయ**
**స్త్రీల పరిచర్యలు**

**'మేలు చేయ నేర్చుకోనుడి, న్యాయమును వేదకుడి. హింసించబడు వానిని విడిపించుడి.'**
**(యెషయా 1:17)**

**JOIN OUR COMMUNITY OF WORLD-CHANGING WOMEN:**

Facebook: Salvation Army Women

Instagram: @salvationarmywomen

Internet : https://sar.my/wm

# బాలికలు మరియు స్త్రీల కొరకు మనము ఒక పోరాట ధ్వని వినిపిస్తున్నాము!

**ప్రపంచమును ఉన్నతముగా మార్చుటకు మనము ప్రయత్నించుచున్నాము**, వీటిని దేవుని నామములో చేయగలమని మనము నమ్ముచున్నాము. యేసు అనుచరులముగా కలతచెందిన ప్రదేశాలకు స్వస్థతను మరియు నిరీక్షణను తెచ్చుటకు మన సమాజములో ఉప్పుగా మరియు వెలుగుగా మనము ఉండుటకు పిలువబడితిమి. ప్రపంచమును అనుకూల చర్యలతో ప్రభావితం చేయుటకు మరియు సామాజిక న్యాయములో నిమగ్నమై అన్ని వయసుల సైన్య స్త్రీలు సవాళ్ళను ఎదుర్కొనుటకు ముందుకు నడచుట మనము చూచుచున్నాము.

## ఇది ఎలా ప్రారంభమైంది...

**గతంలో 1884 లో**, ఫ్లోరెన్స్ బూత్ యొక్క హృదయములో మరియు మనస్సులో గొప్ప భావన కదిలింపబడెను. అనేక మంది స్త్రీలు కుటుంబాలు పేదరికముతో అన్యాయమైన శ్రమతో, దోపిడీతో, మరియు వ్యాధులతో భరించలేక పోరాడుచున్నారు. లండన్ యొక్క ఈస్ట్ ఎండ్ నివాసిగా, అక్కడ వేలాది మంది నిస్సహాయ పరిస్థితుల్లో జీవించడం ఆమె చూసింది. ఏదో ఒక పని చేయవలసి వచ్చెను.

కాబట్టి రక్షణ సైన్య స్త్రీల సాంఘిక సేవా ప్రారంబించబడెను! ఆ తరువాత, 1907 లో, ఆమె తరము యొక్క స్త్రీలకు సేవ చేయుటకు క్రొత్త అంతర్దృష్టి ఎలా చేయగలదో గృహ సమితి ద్వారా బయల్పడెను.

ఫ్లోరెన్స్ బూత్ ఒక అవసరాన్ని చూసి దానికి స్పందించింది, ఆమె యొక్క ధైర్యము, విశ్వాసంతో కూడిన క్రియ, వినూత్న విధానము నేటి రక్షణ సైన్య స్త్రీలను ఇంకను ప్రభావితము చేస్తూనే ఉన్నది.

## అది ఎలా జరుగుతోంది!

'మన రక్షణ సైన్య స్త్రీల పరిచర్యను చూసినప్పుడు, వారి చుట్టూ ఉన్నవారి అవసరాలకు ప్రతి సాంస్కృతిక దయతో సృజనాత్మకంగా ప్రతిస్పందించే విశ్వాసపాత్రులైన స్త్రీలను కనుగొనడం కంటే తక్కువ ఏమి ఆశించలేము.'

**కమిషనర్ బ్రోన్విన్ బకింగ్‌హామ్**

ప్రపంచ స్త్రీల పరిచర్యల అధ్యక్షురాలు

**130 సంవత్సరాల తర్వాత**, రక్షణ సైన్య స్త్రీలు ఇప్పటికీ ప్రపంచాన్ని మంచిగా మార్చడానికి ప్రయత్నిస్తున్నారు! శిష్యులైన మనము ప్రపంచంలోకి వెళ్లి, యేసు క్రీస్తు యొక్క శుభవార్తను మాట మరియు క్రియలతో వ్యక్తపరచుటకు పిలువబడితిమి. దేవుని యెడల ప్రేమ మరియు ఇతరుల యెడల ప్రేమతో మన 'పోరాట ధ్వని' పెరుగుచున్నది. సామాజిక అన్యాయానికి ప్రతిస్పందించడానికి మహిళలు తరచుగా ప్రత్యేకంగా ఉంచబడతారని మేము నమ్ముచున్నాము. లెక్కలేనన్ని సందర్భాలలో సమాజాల గురించి లోతైన అవగాహనను, అవసరతలో ఉన్న వారిని గుర్తించి ఆదరించే ప్రత్యేకమైన సామర్ధ్యమును సమిష్టిగా మేము కలిగి ఉన్నాము. అన్యాయం గురించి ఏదో ఒక అందమైన పని చేయడానికి స్త్రీలను సన్నద్ధం చేసే మరియు శక్తివంతం చేసే రక్షణ సైన్యమును చూడాలని మేము కోరుచున్నాము.
ఉత్తమ క్రియ? ప్రతి ఒక్కరు చేయవలసి పాత్ర ఉన్నది. వ్యవహారము ఎంత పెద్దది లేదా చిన్నది అయినా, ఎంత అధికారికమైనదైనా లేదా అనధికారిక చర్య అయినా సరే, న్యాయం కోరే మీ హృదయం మీరు సరిహద్దులు దాటడాన్ని చూడవచ్చు, కానీ న్యాయంగా జీవించడం అనేది-స్థానిక స్థాయిలో సానుకూల ప్రభావం కోసం మీ శక్తిని మరియు ప్రభావాన్ని ఉపయోగించడం గురించి అంత కంటే ఎక్కువ కాదు.

**'ప్రతి ఒక్కరు చేయవలసి పాత్ర ఉన్నది'**

## ఎలా పాల్గొనాలి

**కేవలము జీవించడానికే అలవాటుపడితే అది ఎలా ఉండును?**

రక్షణ సైన్యము అంతటా సామాజిక న్యాయ ప్రతిస్పందనకు వేలాది సృజనాత్మక, వనరులు మరియు వినూత్న ఉదాహరణలు ఉన్నాయి. స్ఫూర్తి పొందండి!
USAలో, లూసీ* పేదరికంతో పోరాడుతోంది (సురక్షితమైన మరియు పరిశుభ్రమైన రుతుక్రమ ఉత్పత్తులు అందుబాటులో లేకపోవడం) మరియు అనవసరమైన వస్తు వ్యర్థాలను స్థానిక దుకాణాలతో భాగస్వామ్యం చేయడం ద్వారా స్త్రీ పరిశుభ్ర ఉత్పత్తులను వారు తమ అధిక నిల్వ స్త్రీ ఉత్పత్తులను విక్రయించాల్సి అవసరం ఉంది.

బంగ్లాదేశ్ లో లింగ-ఆధారిత హింసను పరిష్కరించడానికి, సహీదా*, అనధికారికంగా నివసించే కమ్యూనిటీలలో నివసిస్తున్న బలహీనమైన యువతకు సమ్మతి, శారీరక స్వయంప్రతిపత్తి మరియు వ్యక్తిగత ఆరోగ్యంపై ఆకర్షణీయమైన పాఠాలను అందించే ఒక పిల్లల క్లబ్ ను నిర్వహిస్తుంది. అబ్బాయిల కోసం ' ఉత్తమ పురుషత్వము' గూర్చి తరగతులు నిర్వహిస్తున్నారు

రక్షణ సైన్య స్త్రీలు జీవితంలోని ప్రతి వయస్సులో ప్రతి దశలో ప్రజలను జాగ్రత్తగా చూసుకుంటారు. కెన్యాలో వితంతువుల కోసం వాదించడం నుండి ఇంగ్లాండ్ దేశములో నూతన శిశువుల సహాయక బృందంలో మొదటిసారిగా తల్లులైన వారిని ప్రోత్సహించడం వరకు, మేము అన్ని ప్రదేశాలలో ప్రజలందరి జీవితాలను సుసంపన్నం చేయడానికి కట్టుబడి ఉన్నాము.

*** వ్యక్తిగత గోప్యత కొరకై పేర్లు మార్చబడినవి.**